ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

పేజీలు : 4 సంపుటి : 01 - సంచిక 167 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ బుధవారం 19- 9 - 2024 వెల - 2

Digital Edition





### తెలంగాణ నయా రికార్డ్..
## దేశంలోనే రెండో స్థానం



**ఢిల్లీ :** భారత్‌లోని ధనిక, పేద రాష్ట్రాల జాబితాను ప్రధానమంత్రి ఆర్థిక సలహామండలి బుధవారం విడుదల చేసింది. అందులోని వివరాల ప్రకారం.. ధనిక రాష్ట్రాల జాబితాలో దేశ రాజధాని ఢిల్లీ తొలిస్థానంలో నిలిచింది. ఆ తరువాతి స్థానంలో తెలంగాణే ఉండటం విశేషం. కర్ణాటక, హరియాణా, తమిళనాడు వరుసగా 3,4,5 స్థానాల్లో నిలిచాయి. ఇక బిహార్, జార?ండ్, యూపీ, మణిపుర్, అసోం రాష్ట్రాలు తొలి ఐదు పేద రాష్ట్రాలుగా నిలిచాయి. రాష్ట్రాల తలసరి ఆదాయం ప్రామాణికంగా ఈ జాబితాను రూపొందించారు.

-మిగతా4లో

### వచ్చే నాలుగేళ్లలో
### రాజధాని నిర్మాణం పూరి



**కడప, సెప్టెంబర్ 18:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లోనే హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి తెలిపారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌మోహన్ రెడ్డి పేదల పొట్ట కొట్టి అన్న క్యాంటీన్లను రద్దు చేశారని మండిపడ్డారు. అన్న క్యాంటీన్‌లను తిరిగి ప్రారంభించిన ఘనత చంద్రబాబు నాయుడిది అని చెప్పుకొచ్చారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 100 క్యాంటీన్‌లను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు.

4లో

# దౌర్జన్యకాండ..!



పోలీసులు.. ఆక్రమణను తొలిగించేందుకు చెదల్ల గ్రామానికి వెళ్లారు. దీంతో ఒక్కసారిగా వైసీపీ సర్పంచ శ్రీనివాసులు రెడ్డి, అతడి అనుచరులు.. అధికారులును అడ్డుకున్నారు. ఎలా తొలగిస్తారని వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్త యరపరెడ్డి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంటానని డబ్బా తీసుకుని తహసీల్దార్, సీఐ ముందుకు వచ్చి బెదిరించాడు. పోలీసులు..

అతడి వద్ద ఉన్న పురుగుల మందు డబ్బాను లాక్కున్నారు. ఈ సమయంలో క్రిమిసంహారక మందు డబ్బా పగిలిపోయి, తహసీల్దార్, సీఐ కరుణాకర్‌పై పడింది. వెంటనే సిబ్బంది అప్రమత్తమై మందును క్లీన చేశారు.

**రెచ్చిపోయిన వైసీపీ మూకలు**
**ఆక్రమణను తొలిగించేందుకు వెల్లిన అధికారులను అడ్డుకున్న సర్పంచ**
**ఎక్స్‌కవేటర్ ధ్వంసం**
**టీడీపీ కార్యకర్తలపైకి రాళ్లు**
**మహిళలపై దాడి**

**తిరుమల లడ్డూ ప్రసాదంపై సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుమల లడ్డూ ప్రసాదాన్ని గత పాలకులు అపవిత్రం చేశారని చంద్రబాబు ఆరోపించారు. తిరుమల ప్రసాదంలో నెయ్యికి బదులు జంతువుల కొవ్వు వాడారని ఆరోపించారు. తామిప్పుడు స్వచ్ఛమైన నెయ్యిని వాడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.**




# శ్రుతిమించిన చేతివాటం..!

**కొందరు ఎంఈఓల వసూళ్ల బాగోతం**
**ఏళ్లుగా ఒకేచోట ఉద్యోగం**
**రూ.కోట్లకు పడగలెత్తిన వైనం**

అనంతపురం విద్య, సెప్టెంబరు : చేతి వాటం శ్రుతిమించింది. కొందరు మండల విద్యాశాఖా ది కారు(ఎంఈఓ)లు ప్రైవే టు, కార్పొరేట్ స్కూళ్లనే కాకుండా ప్రభుత్వ పాఠశా లల్లో పనిచేసే టీచర్లను సైతం టార్గెట్ చేసి దోచేసు న్నారు. కొందరు ఎంఈఓ లు.. విజిట్లు చేసి, బెది రిస్తూ... డబ్బు గుంజుతు న్నారు. మరికొందరు.. ఉపాధ్యాయ సం ఘాలను తమ చేతుల్లో పెట్టుకుని టీచర్లను టార్గెట్ చేసి, చర్యలు తీసుకుం టామం టూ ముక్కు పిం డి వసూలు చేస్తున్నారు. ప్రైవేటు, ప్రభు త్వ పాఠశాలలను ఆదాయ వనరు లుగా మార్చుకుని, డబ్బు గుంజు తున్న ఎంఈ ఓలు ఉమ్మడి అనంతపురం జిల్లాలో కోకొళ్లలు. చాలా మంది ఎంఈఓలు ఏడేళ్లుగా, మరికొందరు 12 ఏళ్లుగా స్థానికంగా ఉండటమే ఇందుకు బలం చేకూరు స్తోంది. అనేక మం ది అక్ర మ వసూళ్లకు తెరతీసి రూ. కోట్లకు పడగలెత్తారు. కూడ ేరు ఎంఈఓ చంద్రశేఖర్‌ను ఏసీబీ అధికారులు ట్రాప్ చేశారు. ఈ క్రమంలో చాలామంది ఎంఈఓలు ఇదే వ్యవహారాల్లో తలమునకల వ డంతో ఏసీబీ మరింత లోతైన దర్యాప్తు చేస్తే... మరికొందరు ఏసీ బీ వలలో చిక్కడం ఖాయం అన్న చర్చ నడుస్తోంది.

-మిగతా4లో

### జరీన్‌కు నియామక పత్రం అందజేత

హైదరాబాద్:బాక్సర్ నిఖత్ జరీన్‌కు తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగం కల్పిం చిం ది. జరీన్‌ను డీఎస్పీగా నియమి స్తూ డీజీపీ జితేందర్ నియామక పత్రాన్ని అందజే శారు. జరీన్ మూడేళ్లపాటు ప్రొబెషనరీ ట్రె నింగ్ చేయాల్సి ఉంటుంది. నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 క్యా డర్ ఉద్యోగం ఇస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

**ఇందూరుబిడ్డ** ఇస్తాంబుల్‌లో జరిగిన మహిళల ప్రపంచ బాక్సింగ్ విభాగంలో వరల్డ్ చాంపియన్ షిప్‌ను నిజామాబాద్ జిల్లాకు చెందిన నిఖత్ జరీన్ సాధిం చారు. గత ప్రభుత్వం జరీన్‌కు నజారానా ప్రకటించింది.





# పాలసీ తీసుకొచ్చిన తెలంగాణ సర్కార్..

చిన్న పరిశ్రమలకోసం 2024 పాలసీని తీసుకొచ్చింది తెలంగాణ ప్రభుత్వం. సూక్ష్మ, చిన్న , మధ్యతరహా పరిశ్రమలు నిలదొక్కుకునేలా ఈ పాలసీని రూపొందించింది. ఇప్పటిదాకా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఎదురవుతున్న ఇబ్బందులపై అధ్యయనం చేసిన పరిశ్రమల శాఖ 6 అంశాలలో ప్రధానంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని గుర్తించింది. ల్యాండ్, ఫైనాన్స్, రా మెటీరియల్, మానవవనరులు, టెక్నాలజీ, మార్కెటింగ్ విషయాల్లో లు ఇబ్బందులు పడుతున్నాయి. కొత్త పాలసీతో ఈ సమస్యలు పరిష్కారమవుతాయని భావిస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. వీటితో పాటు మరో 40 విధానపరమైన నిర్ణయాలతో పరిశ్రమలకు తోడ్పాటునివ్వనుంది. ట్వంటీ ట్వంటీఫోర్ పాలసీలో ఎస్సీ, ఎస్టీలకు మూలధనాన్ని 50 లక్షల నుంచి కోటి రూపాయలకు పెంచింది రాష్ట్ర ప్రభుత్వం.మహిళా పారిశ్రామికవేత్తలకు ఈ పాలసీ ద్వారా ఇచ్చే సబ్సిడీని 20 శాతం పెంచారు. ఈ పాలసీ ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి ని ప్రభుత్వమే ఇస్తుంది. అవసరమైన పెట్టుబడిని సబ్సిడీ ద్వారా ప్రభుత్వమే సమకూరుస్తుంది.ముడిసరుకును సులువుగా సమకూర్చుకునేలా నిబంధనలు సడలించనుంది. ఐటిఐలు, స్కిల్ యూనివర్సిటీ ద్వారాలకు మానవ వనరులు సమకూరుస్తారు.

-మిగతా4లోౢ

# ట్రైనీ ఐపీఎస్ గా నంద్యాల జిల్లా యువ ఐపీఎస్ మనీషా రెడ్డి



**నంద్యాల క్రైమ్, సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):** తెలుగు రాష్ట్రాలకు కేంద్రం ట్రైనీ ఐపీఎస్లను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా ఏపీకి నలుగురు ట్రైనీ ఐపీఎస్లను కేటాయించింది. నంద్యాల జిల్లా మహానంది మండలం నందిపల్లెకు చెందిన వంగల మనీషా రెడ్డి ఆ జాబితాలో ఉన్నారు. సొంత రాష్ట్రానికి ట్రైనీ ఐపీఎస్ కేటాయించడంతో నందిపల్లి గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, పలువురు ఆనందం వ్యక్తం చేశారు.

# విద్యార్థులకు సులభ రీతిలో బోధించాలి

**విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్‌దీపక్**



**బెల్లంపల్లిరూరల్, సెప్టెంబరు 18:** విద్యార్థులకు అర్థమయ్యేలా సులభ రీతిలో బోధించాలని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. మండలంలోని పెర్కపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, బట్వాన్‌పల్లి ప్రాథమిక పాఠశాల లను బుధవారం సందర్శించారు. తరగతి గదులు, పరిసరాలను, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తుందన్నారు, ఎలాంటి అసౌకర్యం లేకుండా పూర్తిస్థాయిలో సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని చెప్పారు. తాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, అదనపు గదుల ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్య అందిస్తూ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ద్వారా మహిళలు, పిల్లల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందిస్తూ వారి ఆరోగ్యపరిస్థితులను పర్యవేక్షించాలని , మానసిక, శారీరక లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారు సాధారణ స్థితికి వచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం బట్వాన్‌పల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, కార్యాలయం పరిసరాలతో పాటు గ్రామంలో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలన్నారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెందకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి

మంచిర్యాల కలెక్టరేట్: ముసాయిదా ఓటర్ల జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో డీపీవో వెంకటేశ్వర్‌రావుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ ప్రతినిధులతట సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 311 గ్రామపంచాయతీల్లో మొదటి విడదతలో బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, కాసిపేట, నెన్నెల, తాండూర్,వేమనపల్లి, రెండవ విడతలో భీమారం, చెన్నూరు, జైపూర్, కోటపల్లి, మందమర్రి, మూడో విడతలో దండేపల్లి, హాజీపూర్, జన్నారం, లక్షెట్టిపేట మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నామని చెప్పారు. 311 గ్రామాల్లో 2,730 వార్డుల్లో 1,87,402 మంది పురుష ఓటర్లు, 1,91,468 మంది మహిళ ఓటర్లు, 17 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. ముసాయిదా జాబితాపై అందిన అభ్యంతరాలను ఈ నెల 26న పరిశీలించి 28న అన్ని గ్రామాల్లో ప్రచురించామని తెలిపారు. ఎలాంటి పొరపాట్లు లేని జాబి తా రూపొందించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో సంబం ధిత అధికారులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మంజూరు చేసిన పనులకు ఎమ్మెల్యే శిలాఫలకాలు

## – మాజీ ఎంపీపీ కృష్ణానాయక్

**ఖిల్లాఘణపురం, సెప్టెంబరు 18 :** గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు చేసిన పనులకు కాంగ్రెస్ ఎమ్మెల్యే మేఘారెడ్డి శిలాఫలకాలను ఆవిష్కరిస్తు న్నారని మాజీ ఎంపీపీ కృష్ణానాయక్ ఎద్దేవా చేశారు. మండల కేంద్రంలో బు ధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖిల్లాఘణపురం నుంచి దొంతికుంట తండా వరకు 7.2 కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2022 నవంబరు 22న నిధులు మం జూరు చేయగా టెండర్‌ను గుత్తేదార్ భానుప్రకాష్ దక్కించుకున్నాడని తెలి పారు. గతంలో రెన్యువల్ బీటీ రోడ్డు పనులకు ఎక్కడా శిలాఫలకాలు వేయ లేదని గుర్తు చేశారు. నాటి ప్రొసీడింగ్ ఆర్డర్ కాపీలను చూపించారు. తన కృషితో రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి చెప్పు కోవడం సిగ్గుచేటని అన్నారు. వనపర్తి నుంచి కొత్తమొల్గర వరకు గత బీఆర్ ఎస్ ప్రభుత్వం డబుల్ రోడ్డును మంజూరు చేసి, బ్రిడ్జిలను సైతం పూర్తి చేసి నట్లు గుర్తు చేశారు. బుద్దారం సాగునీటి కాల్వ పనులకు ప్రస్తుత ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంట్రాక్టర్‌గా ఉండి నేటికీ పూర్తి చేయలేదని అన్నారు. ఎమ్మెల్యే సొంత గ్రామమైన మంగంపల్లికి సాగునీటి కాలువల ద్వారా నీరు అందించ లేకపోయారని ఆరోపించారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి గాలిలో తిరుగుతూ పాత ప్రొసీడింగ్‌లను చూపుతూ అభివృద్ధిని తెలపడం హాస్యాస్పదమని అన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య, జడ్పీటీసీ సభ్యుడు సామ్యానా యక్, మాజీ సర్పంచులు పినానాయక్, శ్రీను, నరేష్, నాయకులు ఉన్నారు.



# ఆపన్న హస్తమా? అందని ద్రాక్షా?

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న కొన్ని సాహసోపేత నిర్ణయాలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయి. సమగ్ర అధ్యయనం లేకుండా వెలువడుతున్న నిర్ణయాలు క్షేత్రస్థాయిలో అనుమానాలు కూడా కలిగిస్తున్నాయి.

గల్ఫ్ దేశాలలో పనిచేస్తున్న ప్రవాసుల కుటుంబాల సంక్షేమం కొరకు తాజాగా తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు సమస్త ఎడారి దేశాలలోని ప్రవాసులలో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. నాలుగు అంశాలతో కూడిన ప్రభుత్వ ఉత్తర్వులో ఎడారి దేశాలలో పని చేస్తూ మరణించిన వారి కుటుంబాలకు ఐదు లక్షల రూపాయాల ఎక్స్‌గ్రేషియా చెల్లించే అంశమే ప్రథమంగా ఉంది. రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చిన డిసెంబర్ 7, 2023 నుంచి గల్ఫ్ దేశాలలో మరణించిన ప్రవాసులకు ఈ నిర్ణయం వర్తిస్తుందని ప్రభుత్వ ఉత్తర్వులో పేర్కొన్నారు. అయితే ఆ నిర్ణయం అమలు విధి విధానాలు ఏమిటో స్పష్టం చేయలేదు.

ప్రతి ప్రభుత్వ సహాయానికి అర్హత విధానం ఉంటుంది. అయితే గల్ఫ్ మృతుల కుటుంబాలకు ఐదు లక్షల రూపాయాలు చెల్లించే ఈ పథకంలో లాభోక్తుల ఎంపిక విధానం ఏమిటి అనేది ప్రభుత్వ ఉత్తర్వులో విశదీకరించలేదు. ఈ కారణంగా, గల్ఫ్ దేశాలలో మరణించిన వారి కుటుంబాలు గంపెడాశతో ఆ ఎంపిక పద్ధతిని తెలుసుకోవడానికి ఎదురు చూస్తున్నాయి.

వాస్తవానికి ప్రవాసులు ఎక్కువగా ఉండి విభిన్న ప్రవాసీ సంక్షేమ పథకాలు అమలుపరిచే కేరళ, పంజాబ్ రాష్ట్రాలు కూడా ఈ రకమైన ఎక్స్‌గ్రేషియా పథకాన్ని ప్రకటించలేదు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మొదటిసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక బీమా పథకాన్ని ప్రవేశపెట్టి అమలుపరిచారు. తద్వారా ఈ రకమైన బాధిత కుటుంబాలకు కొంతవరకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. విదేశాలకు ఉపాధి వలసలు అనేది కేంద్ర ప్రభుత్వ విదేశీ విధానంలో భాగంగా ద్వైపాక్షిక ఒప్పందాలకు అనుగుణంగా జరగడం పరిపాటి. అందులో ఉపాధికై దేశం బయటకు వెళ్లే భారతీయుడి భద్రత అంశం కూడా కీలకంగా ఉంటుంది. వివిధ కారణాల వలన అది సరిగ్గా అమలు కాలేకపోతుందనేది వేరే విషయం.

రాచరిక వ్యవస్థ అమలులో ఉండే గల్ఫ్ దేశాలలో కేవలం స్థానిక యాజమానులు పిలిపించినవారే వీసాలు పొంది ఉద్యోగాలకు రావాలి. వీసా గడువు ముగిసిన తర్వాత తిరిగి వెళ్ళిపోవాలి. ఉద్యోగ కాలంలో అనారోగ్యానికి గురయితే చికిత్స అందించడం పిలిపించిన యాజమాని బాధ్యత. అదే విధంగా ఉద్యోగి మరణిస్తే మృతదేహాన్ని స్వదేశానికి పంపించడం కూడ యాజమాని కర్తవ్యం. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణిస్తే పరిహారం కూడ చెల్లించాలనేది ఒప్పందంలో భాగమే. ప్రతికూల పరిస్థితులు, చట్టాల కాఠిన్యంలో చిక్కుకుపోయిన భారతీయుల మృతదేహాలను కొన్ని సందర్భాలలో మానవతా దృక్పథంతో స్వదేశానికి తరలించడానికి అయ్యే వ్యయాన్ని భారతీయ రాయబార కార్యాలయాలు భరిస్తాయి. అయితే ఇది పూర్తిగా భారతీయ రాయబార కార్యాలయాల అంతర్గత విషయం. కనుక అవి ఎప్పుడూ ఆ వివరాలను బహిర్గతం చేయవు. బహిర్గతమైతే స్థానిక యాజమాన్యాలు తమ కనీస బాధ్యతల నుంచి పూర్తిగా తప్పించుకుని తమ బాధ్యతను పూర్తిగా భారత ప్రభుత్వంపై రుద్దుతారనే ఉద్దేశంతో మానవతాపూర్వక వ్యయాల విషయంలో వీలయినంత గోప్యత పాటించడం జరుగుతుంది. మరణించిన వారికి రావాల్సిన బకాయి వేతనాలు ఇతర చెల్లింపుల గురించి సంబంధిత స్థానిక కార్మిక మంత్రిత్వ శాఖ అధికారులతో అధికృత సమాచారాన్ని పొంది, బ్యాంకు ద్వారా అందిన తర్వాత మాత్రమే ఫైళ్లను ముగిస్తారు.

కడప జిల్లాలో గల్ఫ్ వలసల ప్రభావం ఎక్కువ. ఈ కారణాన గల్ఫ్ మృతులు, బాధితుల సహాయార్థం గతంలో వైయస్ రాజశేఖర రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని కొన్ని చర్యలు చేపట్టారు. అయితే నాటి గవర్నర్ నరసింహన్ అభ్యంతరం తెలిపారు. పైగా అప్పటి విదేశీ వ్యవహారాల మంత్రి ప్రణబ్ ముఖర్జీ సైతం ఆ మానవతా పూర్వక వ్యయాలు రాష్ట్రాల పరిధిలోని అంశం కాదని స్పష్టం చేశారు. దీంతో వైయస్‌తో పాటు ఎంతో ఉత్సాహంగా ముందుకు వెళ్లిన (అప్పుడు ఇప్పుడూ) మంత్రి అయిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చల్లబడ్డారు. హైదరాబాద్ నుంచి స్వంత స్థలాలకు మృతదేహాలను




తరలించేందుకు పేదలకు కనీసం ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని ఆ సందర్భంగా నేను సూచించాను. నా సూచనతో మంత్రి శ్రీధర్‌బాబు ఏకీభవించారు. ఫలితంగానే ఆ ఉచిత అంబులెన్సు విధానం అమలులోకి వచ్చింది.

తెలంగాణ యువత బతుకులు దుబాయి, బొగ్గుబాయి, బొంబాయికి మాత్రమే పరిమితమా అంటూ ప్రత్యేక ఉద్యమ కాలంలో నినదించిన కె.చంద్రశేఖర్‌రావు అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత గల్ఫ్‌లోని కొన్ని వర్గాలలో ఆశలు చిగురించాయి,

ఈ దిశగా ఆయన కొన్ని ప్రకటనలు కూడ చేసారు, తన హయాంలోని కీలక అధికారులు నర్సింగరావు, సోమేశ్ కుమార్‌ల ద్వారా దీనిపై ప్రత్యేకంగా అధ్యయనం కూడ చేయించి ఆ తర్వాత మిన్నకుండిపోయారు. వాస్తవ పరిస్థితుల గురించి అవగాహన ఉన్న శ్రీధర్‌బాబు ఈ సారి మంత్రివర్గంలో కీలకంగా ఉన్నా ప్రవాసుల సంక్షేమ విధానంపై మౌనంగా ఉండడం గమనార్హం. తెలుగునాట చెబుతున్నట్లుగా, గల్ఫ్‌లో మరణించిన మలయాళీలకు కేరళ ప్రభుత్వం ఎలాంటి నగదు సహాయం చేయదు. ఎడారి దేశాలలోని మలయాళీలు స్వచ్ఛందంగా సాముహిక బీమా పథకంలో భాగస్వాములు అవుతారు. ప్రస్తుతం ఖతర్, యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్ దేశాలలోని భారతీయులకు కూడ స్వల్ప విరాళంతో కూడిన బీమా పథకాన్ని అమలు చేస్తున్నారు. సమగ్ర అధ్యయనం చేసిన తర్వాత రేవంత్ సర్కారు ఈ విషయమై ప్రకటన చేస్తే మరింత స్పష్టత వచ్చేది.

# సర్దార్ స్ఫూర్తి బాటలో నరేంద్రుడు

శతాబ్దాల విదేశీపాలన అనంతరం 15 ఆగస్టు 1947లో యావద్భారతం స్వాతంత్ర్యాన్ని పొందినా తెలంగాణ, మరాఠ్వాడా, కర్ణాటకలోని మూడు జిల్లాల ప్రజలకు మాత్రం నాటి నిజాం ప్రభుత్వం చేసిన మారణకాండతో ప్రాణాలు అరిచేతిలో పెట్టుకుని బతకాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితుల్లో దేశ సమైక్యత, సమగ్రతను కాపాడే బాధ్యతను భుజస్కంధాలపై వేసుకున్న ఉక్కుమనిషి, నాటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవ, దానికి తోడు ఇక్కడి ప్రజల తెగింపు.. వెరసి.. 17 సెప్టెంబర్ 1948నాడు హైదరాబాద్ సంస్థానం స్వాతంత్ర్య ఊపిరి పీల్చుకుంది.

ఈ ప్రాంత చరిత్రను, సంస్కృతిని, భాషను, ఆచార, వ్యవహారాలను తుడిచిపెట్టి, ఇస్లామీకరణ చేద్దామనుకున్న నిజాం నవాబు ఆలోచనను 'ఆపరేషన్ పోలో' ద్వారా పటేల్ భగ్నం చేశారు. ఆపరేషన్ పోలో ముగింపు సమయంలో రజాకార్లకు మద్దతుగా తమపై దుష్ప్రచారం చేసిన కమ్యూనిస్టులకు కూడా భారత సైన్యం బుద్ధి చెప్పింది. దీని ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన పదమూడు నెలల తర్వాత హైదరాబాద్ సంస్థానం స్వేచ్ఛావాయువులు పీల్చుకుంది.

ఇదీ మన నిజమైన చరిత్ర, ఇదే మన అస్తిత్వం. కానీ ఈ చరిత్రను రాజకీయ అవసరాలకోసం నీరుగార్చే ప్రయత్నం జరుగుతోంది. చరిత్ర అంటే జరిగిన ఘటనల సమాహారం. కానీ చరిత్ర తమకు నచ్చినట్లుగా ఉండాలనే సూడో ఇంటెలెక్చువల్, సూడో సెక్యులరిస్టుల ఆలోచనలతో నేడు తెలంగాణ అస్తిత్వాన్ని అణిచిపెట్టారు. హైదరాబాద్ సంస్థానానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు ప్రకారం మరాఠీ భాష మాట్లాడే మరాఠ్వాడా ప్రాంతం మహారాష్ట్రలోను, కన్నడ మాట్లాడే రాయచూరు, గుల్బర్గా, బీదర్ జిల్లాలు కర్ణాటక రాష్ట్రంలోను కలిసిపోయాయి. మహారాష్ట్రలో సెప్టెంబర్ 17ను 'మరాఠ్వాడా ముక్తి సంగ్రామ్ దివస్'గా, కర్ణాటకలో 'కల్యాణ కర్ణాటక విమోచన దినోత్సవం'గా జరుపుకుంటున్నారు. ఈ కార్యక్రమాన్ని అక్కడి ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తున్నాయి. కానీ, మన తెలంగాణలో మాత్రం ఓ వర్గం ఓట్లకోసం, మజ్లిస్ పార్టీ ఆదేశాలతో హైదరాబాద్ (నేటి తెలంగాణ) విమోచన ఉత్సవాలు జరపకుండా తెలంగాణ ప్రజలకు అధికారం చేపట్టిన పార్టీలు ఘోర అన్యాయం చేశాయి.ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం జరిగినన్ని రోజులు 'తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరుపుకోనీయరా?' అంటూ నాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలను బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నించింది. కానీ తాము అధికారంలోకి వచ్చాక అసలు విమోచనం అనే పదమే సరైంది కాదని, ఆ అవసరం ఏముందని పదేళ్లుగా ఇచ్చిన మాట తప్పింది. చారిత్రక దినాన్ని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించలేదు. ఇందుకు కారణం కేవలం 'తుష్టీకరణ' మాత్రమే! చివరకు కేంద్ర ప్రభుత్వం 2022 సెప్టెంబర్ 17న అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమయితే ఆగమేఘాల మీద విమోచన కాదు, ఇది 'జాతీయ సమైక్యత దినం' అని హడావుడి ప్రకటనలతో చేతులు దులుపుకుంది.

ఇటీవల రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఈ తుష్టీకరణోన్మాదం నెత్తికెక్కి 'విమోచనం' కాదు, ఇది 'ప్రజాపాలన దినోత్సవమ'ని కొత్త రాగం అందుకుంది. ఓవైపు కేంద్రం అధికారికంగా 'తెలంగాణ విమోచన దినోత్సవాన్ని' నిర్వహిస్తుంటే%-% రాష్ట్ర ప్రభుత్వం ఇందులో భాగస్వామి కాకపోగా రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసం? భారతీయ జనతా పార్టీ మాత్రం 1996 నుంచి తెలంగాణ విమోచన ఉత్సవాలు నిర్వహించాలని అనేక ఉద్యమాలు చేసింది. తెలంగాణ వాస్తవ చరిత్రను ప్రజలకు మరీ ముఖ్యంగా భవిష్యత్ తరాలకు అందజేసేందుకు కృషిచేస్తోంది.

భిన్న సంస్కృతులు, భిన్నభాషలు, భిన్న సంప్రదాయాల కలయిక అయిన భారతదేశం ఒక్కటిగా ఉండాలనేది, 'భిన్నత్వంలో ఏకత్వా'న్ని ప్రతిబింబిస్తూ యావత్ ప్రపంచానికి ఆదర్శంగా ఉండాలనేది సర్దార్ పటేల్ ఆలోచన. దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడాలని, మనమంతా ఒక్కటేననే భావనను ప్రజల్లో పెంపొందించాలనేది వారి పట్టుదల. దీంట్లో భాగంగానే తన రాజనీతిజ్ఞత, దౌత్యవిధానంతో 560కి పైగా సంస్థానాలను భారత ప్రభుత్వంలో విలీనం చేసి, భారతీయుల స్వప్నాన్ని సాకారం చేసేంతవరకు విశ్రమించలేదు. ఆ తర్వాత పాలనాపరమైన నిర్ణయాల్లోనూ ఇదే లక్ష్యంతో వారు పనిచేశారు.

2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని మోదీ కూడా 'ఉక్కు మనిషి' బాటలోనే పయనిస్తున్నారు. దేశ సమగ్రత, భద్రత, దీర్ఘకాల సుస్థిరతపై ప్రత్యేక దృష్టి సారించారు. 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్' నినాదాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ ఇదే బాటలో వివిధ పథకాలను తీసుకొచ్చి దేశ సామాజిక –ఆర్థిక, రాజకీయ సమైక్యత కోసం ప్రజలందరి భాగస్వామ్యంతో కృషి చేస్తున్నారు. ఆర్టికల్ 370ని రద్దుచేసి జమ్మూకశ్మీర్లో ఏళ్ల తరబడి రాజ్యమేలుతున్న అరాచకాన్ని పారద్రోలారు. జమ్మూకశ్మీర్లో భారత రాజ్యాంగం అమలయ్యేలా మోదీ తీసుకున్న చొరవతో నాడు పటేల్ చేయాల్సిన పనిలో మిగిలిపోయిన పని 5 ఆగస్టు, 2019తో సంపూర్ణమైంది. 'ఒకే దేశం, ఒకే రాజ్యాంగం' పూర్తిస్థాయిలో దేశంలో అమల్లోకి వచ్చింది.దీంతోపాటుగా దేశమంతా ఒకే విధానం అమలు చేయడం ద్వారా ప్రజలకు సౌలభ్యాన్ని కల్పించేందుకు 'వన్ నేషన్, వన్ టాక్స్' (%+ూ%), 'వన్ నేషన్, వన్ రేషన్ కార్డ్', 'వన్ నేషన్, వన్ గ్రిడ్' వంటి మార్పులు దేశంలో గణనీయమైన మార్పుకు కారణమయ్యాయి. ఈ నిర్ణయాలు తీసుకోవడానికి పటేల్ వంటి ఉక్కు సంకల్పం ఉండాలి. అది మోదీ గారికి మాత్రమే ఉందని మరోసారి ప్రపంచానికి వెల్లడైంది.

దేశంలో 'సాంస్కృతిక ఏకీకరణ' జరగాలన్నది మోదీ ఆలోచన. ఇదే దేశంలో ఐకమత్య భావనకు బాటలు వేస్తుందని విశ్వసించి 'ఏక్ భారత్, శ్రేష్ట్ భారత్' నినాదంతో కాశీ%-%-తమిళ్ సంగమం, కాశీ-%-%తెలుగు వంటి వివిధ రాష్ట్రాల సంస్కృతుల సమ్మేళన కార్యక్రమాలు నిర్వహించారు. ఒక భాష, జీవన విధానాలు ఆచరించే ప్రజలకు మన దేశంలోని మరో భాష, భిన్నమైన జీవన విధానాల గురించి తెలుసుకుని, పరస్పర గౌరవాన్ని పెంచుకునేందుకు ఇలాంటి కార్యక్రమాలు బాటలు వేశాయి. ఇది దేశ సమైక్యతకు ఎంతో ఉపయోగపడింది.

ఇదే బాటలో మోదీ ప్రభుత్వం 'సహకార సమాఖ్య' విధానాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేసింది. రాష్ట్రాలకు ప్రాధాన్యత లభించేలా 'నీతి ఆయోగ్' ఏర్పాటు, రాష్ట్రాలకు రావాల్సిన పన్నుల వాటాను 32 శాతం నుంచి 42 శాతానికి పెంచడం, వెనకబడిన జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందించడం ద్వారా రాష్ట్రాలకు మద్దతుగా నిలవడం, %చీణ=ఖీ, ూణ=ఖీ% నిధుల వాటాను పెంచడం, జీఎస్టీలో రాష్ట్రాలకు సమాన వాటా పంచడం వంటివెన్నో 'కోఆపరేటివ్ ఫెడరలిజా'న్ని ప్రోత్సహిస్తూ దేశ సమగ్రతకు బాటలు వేస్తున్నాయి. దేశ సమగ్రాభివృద్ధి, సాంస్కృతిక ఏకీకరణ, సుపరిపాలన వంటివి... మోదీ జాతీయ సమగ్రతా విధానానికి ఉదాహరణలు.




'తెలంగాణ విమోచన దినోత్సవా'లను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం దేశ సమైక్యతను కాపాడే దిశగా మోదీ సర్కారు తీసుకున్న చర్యల్లో ఒకటి. నాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ కేంద్ర హోంమంత్రి హోదాలో 1948 సెప్టెంబర్ 17నాడు మొదటిసారి హైదరాబాద్‌లో జెండా ఎగరవేస్తే, సరిగ్గా 75 ఏళ్ల తర్వాత మళ్లీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ గడ్డపై 2022 సెప్టెంబర్ 17న జాతీయ జెండా ఎగరవేసిన సంగతి అందరికీ తెలిసిందే. ఇదే దేశ సమగ్రతను కాపాడే విషయంలో మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం.

చరిత్రను, వాస్తవాలను మరుగున పడేయాలన్న ఏ ప్రయత్నాన్నీ ప్రజలు హర్షించరు. అందుకే తెలంగాణ విమోచన వాస్తవ చరిత్రను ప్రజలకు తెలియజేసే ఈ ఉత్సవాలను వేర్వేరు పేర్లతో పిలుస్తూ అసలైన చరిత్రను నీరుగార్చే ప్రయత్నాన్ని రాజకీయ పార్టీలు మానుకోవాలి. ఓటుబ్యాంకు రాజకీయాలు, తుష్టీకరణ కంటే వాస్తవ చరిత్రే గొప్పదనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

నిజాం నియంతృత్వం నుంచి తెలంగాణకు స్వాతంత్ర్యం వచ్చిన సెప్టెంబర్ 17న ప్రజలందరూ ఉత్సాహంగా, ఐకమత్యంగా, సంతోషంగా తెలంగాణ విమోచన ఉత్సవాలను జరుపుకోవాలని కోరుతున్నాను. ఇలాంటి పర్వదినం నాడే గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం కూడా అయిన సందర్భాన వారికి తెలంగాణ ప్రజల పక్షాన హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఇదే రోజు విశ్వకర్మ జయంతి, వినాయక నిమజ్జన శోభాయాత్ర కలిసిరావడం సంతోషకరమైన విషయం. 1948 సెప్టెంబర్ 17 నాడు కూడా వినాయక నిమజ్జనం జరిగిన రోజు (అనంత చతుర్దశి). మళ్లీ ఇన్నాళ్ల తర్వాత విమోచన దినోత్సవంనాడు మళ్లీ వినాయక నిమజ్జనం రావడం ప్రత్యేకత సంతరించుకుంది. ఈ సందర్భంగా మరోసారి తెలంగాణ ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు.

# ఊటకుంట తండాలో తాగునీటి తంటా

**మోటారు సైకిళ్లపై తాగునీటిని తెచ్చుకుంటున్న గ్రామస్థులు**

**– నెలరోజులుగా సక్రమంగా అందని మిషన్ భగీరథ నీరు**

**– మోటారు సైకిళ్లపై కిలో మీటర్ దూరం నుంచి తెచ్చుకుంటున్న వైనం**

**నారాయణపేట రూరల్, సెప్టెంబరు 18 :** మండలంలోని ఊటకుంట తండాలో తాగునీటి ఎద్దడి ఏర్పడటంతో తండావాసులు నానా తంటాలు పడుతున్నారు. గత నెల రోజులుగా మిషన్ భగీరథ తాగునీరు సక్రమంగా సరఫరా కావడం లేదని తండావాసులు ఆరోపిస్తున్నారు. వారానికి ఒకసారి లేదా రెండు పర్యాయాలు మాత్రమే నీటిని సరఫరా చేస్తున్నారన్నారు. ఇక పోతే తండాలో మూడు చేతి పంపులు ఉండగా వాటిలో ఒక చేతిపంపు మరమ్మతుకు గురైంది. మిగతావాటిలో తక్కువ నీరు రావడంతో తాగునీరు సరిపడక ఇబ్బందులు తప్పడం లేదంటున్నారు. దీంతో చేసేది లేక దాదాపు కిలో మీటర్ దూరం నుంచి మోటారు సైకిళ్లపై తాగునీటిని తెచ్చుకుంటూ కష్టాలను అనుభవిస్తున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లానా పట్టించుకోవడం లేదని తండావాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అ?దికారులు మిషన్ భగీరథ నీటిని సక్రమంగా సరఫరా చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని తండావాసులు కోరుతున్నారు. తాగునీటి సౌకర్యం కల్పించి గిరిజనుల కష్టాలు తీర్చాలని మాజీ సర్పంచ్ వెంకట్‌నాయక్ డిమాండ్ చేశారు.



# నంద్యాల పట్టణంలోని రామకృష్ణ పిజి కళాశాలలో సైబర్ క్రైమ్,

## హ్యూమన్ ట్రాఫికింగ్, ఉమెన్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాల నిర్వహణ



**నంద్యాల సెప్టెంబర్ 18 ( రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల పోలీస్ సైబర్ సెక్యూరిటీ విభాగం సిబ్బంది మరియు నంద్యాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలోని రామకృష్ణ పిజి కళాశాల నందు ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థినీ విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల, హ్యూమన్ ట్రాఫికింగ్, మహిళలమీద ,చిన్న పిల్లలపై జరిగే నేరాల గురించి అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు తెలియజేయడం జరిగినది.

సైబర్ నేరాలపై ఉదాహరణగా వివరిస్తూ ప్రస్తుత ప్రపంచంలో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేయడానికి ఫేక్ లోన్ యాప్ ల ద్వారా, సామాజిక మాధ్యమాలలో లింక్ లను పంపి ఇన్వెస్ట్మెంట్ చేయాలని నమ్మించడం , ఆన్లైన్ జాబ్స్ ద్వారా, వర్క్ ఫ్రం హోం అంటూ ఎక్కువ డబ్బులు సంపాదించొచ్చు అంటూ వివిధ రకాలుగా మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారు కావున మీరు జాగ్రత్తగా ఉండి మీ చుట్టుపక్కల వారిని కూడా జాగ్రత్తపరచాలని త్వరగా డబ్బు సంపాదించుకోవాలనే అత్యాశకు వెళ్లి మోసపోవద్దని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియని వ్యక్తులకు మీ యొక్క బ్యాంక్ వివరాలు కానీ కానీ నంబర్స్ గాని పాస్వర్డ్ గానీ తెలియజేయకూడదని కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామకృష్ణ పిజి కళాశాల ప్రిన్సిపల్ వెంకట్రావ్ తో పాటు సైబర్ సెల్ నంద్యాల సిబ్బంది, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# అధిక పంటల దిగుబడి సేంద్రియ ఎరువులతోనే సాధ్యం

## వినూత్న అగ్రోటిక్ ఎల్ ఎల్ పి




**ఓర్వకల్లు ప్రజా రిపబ్లిక్ న్యూస్:** అధిక పంటల దిగుబడి పెంచడానికి రైతన్నలు సేంద్రియ ఎరువులను ఉపయోగిస్తే తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని వినూత్న ఆగ్రోటెక్ ఎల్ఎల్ పి మార్కెట్ డెవలప్మెంట్ ప్రతినిధులు బిల్లా రాజేష్ యాదవ్ ఏ ఎస్ ఎం బాబు , ఎస్ ఓ రమేష్ బాబులు అన్నారు. బుధవారం ఓర్వకల్లు మండల పరిధిలోని కొమరోలు గ్రామంలో వినూత్న ఆగ్రోటిక్ ఎల్ ఎల్ పి సంస్థ ఆధ్వర్యంలో సంస్థ మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్ రాజేష్ యాదవ్ సారధ్యంలో రైతులకు సేంద్రియ ఎరువులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సదస్సులో వారు మాట్లాడుతూ పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయన్నారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారి రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, పృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, రైతు సోదరులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# యువత భావితరాలకు మార్గదర్శకులుగా ఉండాలి - డీఐఈవో సునీత

## జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**బండి ఆత్మకూరు,సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):-** యువత భావితరాలకు మార్గదర్శకులుగా ఉండాలని నంద్యాల జిల్లా డీఐఈవో సునీత,మండల విద్యాశాఖ అధికారి యశోదలు సూచించారు.బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ వెంకటనారాయణ ఆధ్వర్యంలో ప్రేసర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన డిఐఈవో విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు చిన్నతనం నుంచే మంచి ఆలోచనలు, క్రమశిక్షణ,మీలో దాగివున్న సృజనాత్మకతను చాటుకుంటూ తల్లిదండ్రులు,గురువులు గర్వించే విధంగా నడుచుకోవాలన్నారు. దీంతోపాటు విద్యార్థులు ఒత్తిడిని జయించినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. అలాగే సాధ్యమైనంత వరకు సెల్ ఫోన్ కు దూరంగా ఉంటూ నైతిక విలువలతో ముందుకు సాగాలన్నారు.దీంతో యువత భవిష్యత్తుకు బంగారు బాట పడుతుందని డీఏఈవో విద్యార్థులకు సూచించారు. అనంతరం ప్రిన్సిపల్ అధ్యాపక సిబ్బందితో కలిసి డిఐఈవో ను శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ కార్యక్రమంలో అధ్యాపక సిబ్బంది విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఉరి వేసుకుని ఉపాధ్యాయుడు ఆత్మహత్య

### ఓ సాఫ్ట్వేర్ కంపెనీలో పెట్టుబడి పెట్టి మోసం పోవడంతో ఆత్మహత్యకు పాల్పడిన వైనం



**నంద్యాల క్రైమ్, సెప్టెంబర్ 18, (రిపబ్లిక్ న్యూస్):** పెట్టిన పెట్టుబడికి రెట్టింపు ఆదాయం వస్తుందని ఆశించి పెట్టుబడి పెట్టాక మోసపోయనని తెలుసుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు సయ్యద్ ఖలీల్ అహ్మద్ (40) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నంద్యాలలో చోటు చేసుకుంది. పోలీసులు, మృతుడి బంధువులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల పట్టణం సలీం నగర్కు చెందిన సయ్యద్ ఖలీల్ అహ్మద్ అవుకు మండలం సంగపట్నం జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు సంతానం గతేడాది బ్యాంక్లో రూ.35 లక్షలు రుణం తీసుకుని సొంతింటిని నిర్మించుకున్నాడు. వేతనం ఈఎంఐలకే సరిపోతుందని ఎలాగైనా డబ్బు సంపాదించి అప్పుల నుంచి బయట పడాలనుకున్నాడు. అంతలోనే విశాల్ అనే వ్యక్తి ఫోన్ చేసి పెట్టుబడికి రెట్టింపు ఆదాయం ఇస్తామన్నారు. దీంతో ముంబాయికి చెందిన టైటన్ ఎఫ్ఎక్స్. యూకే కంపెనీకి పెట్టుబడిగా అకౌంట్ నుంచి రూ.1.5లక్షలు పంపించాడు. కొన్ని రోజులు లాభాదేవీలు బాగా వస్తున్నాయని అనుకున్నాడు. అంతలోనే నష్టాలు వచ్చాయని అతని వద్ద నుంచి పన్నులు పలు బెదిరింపులు చేసి సుమారు రూ.7.5 లక్షలు తీసుకున్నారు. ఈ విషయాన్ని సూసైడ్ నోట్లో రాయడంతో పాటు సెల్ఫీ వీడియోలో తన సమస్యలను తెలిపి రెండో పట్టణ పోలీసులకు తన కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇంట్లో అందరూ ఓ శుభకార్యానికి వెళ్లగా ఇంట్లో ఒంటరిగా ఉంటూ మంగళవారం ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు రాత్రి వచ్చి చూడగానే గదిలో వేలాడుతు కనిపించాడు.

దీంతో కుటుంబ సభ్యులు రెండో పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. అప్పటికే మృతి చెందడంతో పోలీసులు పంచనామ చేసి బుధవారం ఉదయం మృతదేహాన్ని సర్వజన ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య రిజ్వానా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రెండో పట్టణ సీఐ ఇస్మాయిల్ తెలిపారు.

# గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ సమీక్షా సమావేశం

**ఆళ్లగడ్డలో ప్రశాంత వాతావరణంలో పండుగను దిగ్విజయంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించిన విగ్రహ కమిటీలకు కృతజ్ఞతలు..**

**ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్:** ఆళ్లగడ్డ పట్టణంలోని శ్రీ గాయత్రి మాత ఆలయ ఆవరణలోని శ్రీ గాయత్రి సభ మంటపములో బుధవారం రాత్రి కేంద్ర గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషిచేసిన ఉత్సవ కమిటీల అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ కేంద్ర కమిటీ పట్టణ అధ్యక్షుడు ప్రముఖ న్యాయవాది బి. నీలకంఠేశ్వరం , గౌరవాధ్యక్షులు ప్రముఖ పారిశ్రామికవేత్త టీఎంసీ వేణుగోపాల్ కేంద్ర ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ ఏడాది ఆళ్లగడ్డ పట్టణంలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు కృషిచేసిన కమిటీ బృందానికి వారు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది ఎలాంటి అవాంతరాలు జరగకుండా ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించడంతోపాటు, నిమజ్జన కార్యక్రమం కూడా ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన పోలీసు శాఖ, రెవెన్యూ, మున్సిపాలిటీ, అగ్నిమాపక దళ శాఖ తదితర అధికార యంత్రాంగానికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఉత్సవ కమిటీల నిర్వాహకులు పెద్దలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ కేంద్ర కమిటీ గౌరవ సలహాదారుడు త్రినేత్ర మోహన్ రెడ్డి, న్యాయవాదులు మురళి ధర్ గౌడ్, బోరెడ్డి లక్ష్మిరెడ్డి, కోశాధికారి సింగారెడ్డి దామోదర్ రెడ్డి, ఆవుల రామ పుల్లయ్య తంగు టూరి సత్యనారాయణ, సోముల శ్రీనివాసరెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ రామకృష్ణ, ప్రజ్ఞా నరసింహారెడ్డి, గ్యాస్ పుల్లయ్య, లక్ష్మీనారాయణ పలుకురు సురేష్ బాబు , మధుసూదన్ రెడ్డి, వీరాంజనేయులు కాళికామాత ఆలయ చైర్మన్ దురగడ్డ రవీంద్ర చారి, దురగడ్డ సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.





## అనుమానస్పదంగా మహిళ మృతి....

### మహిళ అనుమానాస్పద మృతి

**చోడవరం సెప్టెంబర్ 18 ( రిపబ్లిక్ న్యూస్):**
చోడవరం - చీడికాడ రోడ్డులో గల కిరోసిన్ బంకు వద్ద దార్ల కళావతి (49) అనే మహిళ అనుమానాస్పదంగా మృతి చెందినట్లు స్థానికులు, పోలీసులు తెలిపారు.



స్థానిక దుడ్డువీధి బ్రహ్మంగారి గుడి పక్కన కిరసనాయిల్ బంకు వద్ద జరిగిన ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్ఎండి ఫిరోజ్ కి 50,000 చెక్కును అందజేసిన సర్వజ్ఞ స్కూల్

## సరస్వతి విద్యా మందిర్ కరస్పాండెంట్ నాగభూపాల్ రెడ్డి




**నంద్యాల సెప్టెంబర్ 18 ( రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపుమేరకు నంద్యాల సర్వజ్ఞ స్కూల్ , సరస్వతి విద్యా మందిర్ కరస్పాండెంట్ జి నాగభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో 50,000 రూపాయల చెక్కును విజయవాడ వరద బాధితులకు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ కు అందజేశారు ... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వరదలు రావడం చాలా బాధాకరమైన విషయమని , చాలామంది ప్రజలు నిరుపేదలుగా మిగిలారని వారికోసం మా వంతు సహాయార్థం ఈ 50,000 అమౌంట్ ని సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేస్తున్నామని తెలియజేశారు అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ వారిని అభినందించడం జరిగింది. అందరూ ఇలా ముందుకొచ్చి తమ వంతు సహాయ సహకారాలు వరద బాధితులకు అందించాలని పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో నంద్యాల ప్రవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బిజ్జం సుబ్బారెడ్డి , నంద్యాల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ బి భాస్కర్ , నంద్యాల ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ టౌన్ ప్రెసిడెంట్ బాల మద్దిలేటి , అశ్వక్ అహ్మదు , దశరథ రామిరెడ్డి , నెరవాటి రోహిత్ , రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# డ్రోన్ ఫ్లయర్స్ తో ఫాగింగ్ ఆయిల్ స్ప్రే.




**కడప, సెప్టెంబర్ 18( రిపబ్లిక్ న్యూస్):** స్వచ్ఛతా హీ సేవ -2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం కడప నగరంలో దోమల వ్యాప్తిని అరికట్టే చర్యలకు నగరపాలక సంస్థ సిబ్బంది శ్రీకారం చుట్టారు. కడప నగర పరిధిలోని నాగరాజు పేటలో బుగ్గ వంక పరిసర ప్రాంతాల్లో ఆధునిక సంకేతికతతో డ్రోన్.ఫ్లయర్స్ సహాయంతో ఫాగింగ్ ఆయిల్ పిచికారీ తోపాటు.ఆయిల్ బాల్స్ చల్లడం, మురికిని తొలగించడం వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. మన పరిసరాలను, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలనే.ప్రధాన మంత్రి పిలుపు మేరకు జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో జిల్లా వ్యాప్తంగా పలు రకాలుగా స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. ఈ నెల 17వ తేదీ నుండి.. అక్టోబర్ 2 వ తారీకు జరిగే ఈ కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు ఎన్జీవోలు స్వచ్ఛందంగా భాగస్వామ్యం అవుతున్నారు. ఈ కార్యక్రమంలో కేఎంసి శానిటరీ ఇన్స్పెక్టర్లు భరత్, రవీంద్ర, శానిటరీ ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, శానిటరీ వర్కర్లు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాలికా సంరక్షణ చట్టా లపై విద్యార్థినులకు అవగాహన కల్పించిన ఎస్సై




**ఆళ్లగడ్డ ప్రజా రిపబ్లిక్ న్యూస్:** ఆళ్లగడ్డ పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో బాలికా సంరక్షణ చట్టాలపై విద్యార్థినులకు బుధవారం అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్ఐ షేక్ నగీన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థిని బాలికా సంరక్షణ చట్టాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. గుడ్ టచ్.. బాడ్ టచ్, ఫోక్సో చట్టం, లైంగిక వేధింపులపై కూడా అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థిని వీటిని తెలుసుకొని ఏదైనా అనుకోని సమస్య వచ్చినప్పుడు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. అలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు వెంటనే ఉపాధ్యాయులు, పోలీసు శాఖ అధికారులకు తెలియజేయాలని ఎస్ఐ షేక్ నగీన సూచించారు. ఈ కార్యక్రమంలో ఐదవ సచివాలయ మహిళా పోలీస్ రమాదేవి, నీలిమ,ప్రిన్సిపాల్ సంధ్యారాణి ఉపాధ్యాయ సిబ్బంది , విద్యార్థినులు పాల్గొన్నారు.

# వెలుగోడు మండల స్థాయి క్రీడా పోటీలు మరియు ఎంపిక.

**వెలుగోడు సెప్టెంబర్ 18 రిపబ్లిక్ న్యూస్**

వెలుగోడు మండల పరిధిలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల క్రీడాకారుల, క్రీడా ఎంపిక పోటీలను వేల్పనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించబడును అని ప్రధాన ఉపాధ్యాయులు జి రామలింగారెడ్డి తెలిపారు. ఈ క్రీడా పోటీల ఎంపిక సీనియర్ ఫిజికల్ డైరెక్టర్లు కే ఓబులేసు, సురేష్ నాయుడు, రాంబాబు ఆధ్వర్యంలో క్రీడా పోటీలను వేల్పనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, క్రీడా మైదానంలో ఈనెల 20వ తేదీన ఉదయం 9 గంటలకు నిర్వహిస్తారన్నారు. కబడ్డీ, కోకో,వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, యోగా మరియు అథ్లెటిక్స్ అండర్ 14 మరియు అండర్ 17 విభాగంలో ఎంపిక ఉంటుందని తెలియజేశారు, ఆసక్తి గల క్రీడాకారులు తమ దరఖాస్తు పూర్తి చేసి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంతకంతో హాజరు కావాలని తెలిపారు.

## ఆటోలో సినీ పక్కిలో అక్రమంగా తరలిస్తున్న 30 కిలోల గంజాయి పట్టివేత.



**అనకాపల్లి సెప్టెంబర్ 18( రిపబ్లిక్ న్యూస్):** మండల కేంద్రంలో స్టానికి ఎన్టీఆర్ జంక్షన్ లో ముందస్తు సమాచారం మేరకు వాహనాల తనిఖీ లు నిర్వహిస్తుండగా బుధవారం ఉదయం ఆటో లో తరలిస్తున్న 30కిలోల గంజాయి ని పట్టుకున్నట్లు పరవాడ డి ఎస్ పి, కె వి సత్యనారాయణ తెలిపారు.పోలీసుల కదనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.ఎ ఎస్ ఆర్ జిల్లా ముంచంగిపుట్టు మండలం నుండి విశాఖపట్నం ఒక వ్యక్తి కి ఆటోలో 15 ప్యాకెట్ లు ఒక్కొక్కటి (రెండు కిలోలు ) ఆటో లో తరలిస్తూ, ఆటోకి పైలట్ గా పల్సర్ బైక్ పై ఇద్దరు వ్యక్తులు చోడవరం రోడ్డు లో చోడవరం వైపు నుండి సబ్బవరం ఎన్టీఆర్ జంక్షన్ కి వస్తుండగా స్థానిక ఎస్ ఐ,పి.సింహాచలం తమ సిబ్బంది తో పైలట్ బైక్ పై వస్తున్న ఇద్దరు వ్యక్తులను ఆపి ప్రశ్నించగా ఒకరు పరారయి, ఒకరు దొరికి ఆటోలో గంజాయి తరలిస్తున్నట్లు సమాచారం ఇవ్వడం తో ఆటోను పట్టుకున్నట్లు తెలిపారు. ఆటోలో డ్రైవర్ తో పాటు మరొక వ్యక్తి దొరికారు. ఆటోలో ఆటో టాప్ పై గంజాయి పెట్టి ఆ పైన ఇంకో టాప్ తయారు చేశారు.15 పాకెట్లు గంజాయిని గుర్తించి పట్టుకొని ముగ్గురు నిందితులను, ఆటో ను, ఒక పల్సర్ బైక్ ను, రెండు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.గంజాయి విలువ లక్షా యాభై వేల రూపాయలు ఉంటుందని తెలిపారు.అయితే నిందితులు ముంచంగి పుట్టు మండలం గూడెం మాలిపుట్ గ్రామానికి చెందిన గుడియ సురేష్ (24),కొండ గూడ గ్రామానికి చెందిన కిముడు మోహన్ దాస్ (21),రామాపుట్ గ్రామానికి చెందిన ముక్కి లోహిదాస్ (29)లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. మరో నలుగురు నిందితులు పరారిలో ఉన్నట్లు తెలిపారు.ఇందులో మట్టం శ్రీనివాసరావు ప్రధాన నిందితునిగా గుర్తించినట్లు తెలిపారు.కేసు నమోదు చేసి పరారిలో ఉన్న నిందితుల కోసం గాలిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో సి ఐ. పిన్నింటి రమణ, ఎస్. ఐ, పి. సింహాచలం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడలలో నారాయణ విద్యాసంస్థల విద్యార్థుల ప్రతిభ



**నంద్యాల సెప్టెంబర్ 18( రిపబ్లిక్ న్యూస్):** స్థానిక పద్మావతి నగర్ లోని నారాయణ పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు వెంకట సాయి కుమార్, కృష్ణ కార్తీక్, కీర్తి ,సౌమ్య మరియు షమీ ఈనెల 12వ తేదీ నుండి 14వ తేదీ వరకు మహారాష్ట్రలోని నాందేడ్ లో జరిగినటువంటి జూనియర్ సబ్ జూనియర్ జాతీయ జంప్ రోప్ కాంపిటేషన్ లో ప్రతిభ కనబరిచి వెంకట సాయి మొదటి స్థానంలో నిలవగా కృష్ణ కార్తీక్ షమీ రెండవ స్థానంలో నిలవగా కీర్తి సౌమ్య తృతీయ స్థానంలో నిలిచి అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించబోతున్నందుకు ప్రిన్సిపల్ అంజనీ దేవి చాలా గర్వకారణంగా ఉందంటూ విద్యార్థులను అభినందనలతో కొనియాడారు.అలాగే నారాయణ పాఠశాల యాజమాన్యం చదువుతోపాటు క్రీడల్ని కూడా ప్రోత్సహిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా నంద్యాల జోన్ ఏజ్యం ప్రశాంత్ కుమార్ ఆర్ఐ చంద్రమౌళీశ్వర రెడ్డి

విద్యార్థులను అభినందించారు. అలాగే జంపు రోప్ అధ్యక్షుడు రమేష్ వ్యాయామ ఉపాధ్యాయులు గౌస్, అనిల్, డీన్ నాగేంద్ర, వైస్ ప్రిన్సిపల్స్ షీలా గాయత్రి,ఏవో జాకీర్ హుస్సేన్ సహకారం చాలా ఉందంటూ ఏజీఎం ప్రశాంత్ కుమార్ గారు అభినందించడం జరిగింది.

## పాలసీ తీసుకొచ్చిన తెలంగాణ సర్కార్..

రాష్ట్ర పాత్ర కీలకంగా మారిందన్నారు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క. గత ప్రభుత్వం లకు ఆర్భాటంగా రాయితీలు ప్రకటించినా నిధులు కేటాయించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. లకు కేంద్ర ప్రభుత్వం సహకారం అవసరమన్నారు మంత్రి శ్రీధర్‌బాబు. పదేళ్ళలో గత ప్రభుత్వం లను విస్మరించిందని .. తమ ప్రభుత్వం వచ్చాక కొత్త పాలసీ తీసుకొచ్చామన్నారు. చిన్న పరిశ్రమలు వృద్ధి చెంది పెద్ద పరిశ్రమలు గా మారడానికి ఈ పాలసీ ఉపయోగపడుతుందన్నారు.

ఇచ్చే సబ్సిడీ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అలసత్వం వహించిందనే విమర్శలు ఉన్నాయి.. మరి కాంగ్రెస్ ప్రభుత్వమైనా నిధులు కేటాయించి చిన్న పరిశ్రమలకు ఊతమిస్తుందో లేకపోతే పాలసీ కాగితాలకే పరిమితమవుతుందో చూడాలి మరి.

## తెలంగాణ నయా రికార్డ్..

### దేశంలోనే రెండో స్థానం

ఐదు పెద్ద దక్షిణాది రాష్ట్రాలు కలిసి మార్చి 2024 ముగిసే ఆర్థిక సంవత్సరం నాటికి దేశ లో దాదాపు 30 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి 2014లో విడిపోయి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించింది. అతి పిన్న వయస్సు కలిగిన తెలంగాణ.. ధనిక రాష్ట్రాల జాబితాలో అగ్రస్థానం కోసం పోటీ పడుతుండటం ఆసక్తికరంగా మారింది.

మహారాష్ట్ర దశాబ్దంన్నర కిందట దేశ జీడీపీలో 15 శాతానికిపైగా కంట్రిబ్యూట్ చేసేది. ఇప్పుడు 13.3 శాతానికి చేరింది. అయితే తలసరి ఆదాయంలో మహారాష్ట్ర మొదటి ఐదు స్థానాల్లో లేదు. ఆ రాష్ట్ర తలసరి ఆదాయం మార్చి 2024 చివరి నాటికి జాతీయ సగటులో 150.7 శాతానికి పెరిగింది(అరవై మూడేళ్ల క్రితం 133.7 శాతం). 1960-61లో ఉత్తరప్రదేశ్ 14 శాతం కంట్రిబ్యూట్ చేయగా ప్రస్తుతం 9.5 శాతానికి తగ్గింది.




# పిల్లల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

**నంద్యాల ప్రతినిధి, సెప్టెంబర్ 18, రిపబ్లిక్ న్యూస్ :** శిశు గృహంలోని పిల్లల సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్త్రీ శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. బుధవారం నంద్యాల పట్టణం పొన్నాపురం కాలనీలోని మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక దత్తత కేంద్రం (జిల్లా బాలల సంరక్షణ విభాగం)ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ నిరాశ్రయులైన పిల్లల సంరక్షణకు ఏర్పాటు చేసిన శిశు కేంద్రంలోని పిల్లలను ప్రేమతో కూడిన కుటుంబ వాతావరణం కల్పించేలా పెంచాలన్నారు. కేంద్రంలో వున్న ఇద్దరు పిల్లల ఆరోగ్య పరిస్థితిపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వన్ స్టాప్ సెంటర్, శిశుగృహ కేంద్రాలను పరిశీలించి పిల్లలకు కల్పిస్తున్న వసతుల గురించి కార్యాలయం సూపరిండెంట్, జిల్లా బాలల సంరక్షణ అధికారులను అడిగి తెలుసు కున్నారు. శిశు గృహంలో పిల్లలకు అవసరమైన మౌలిక సదుపా యాలు కల్పిస్తానని కలెక్టర్ తెలిపారు. అలాగే ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటామన్నారు.



## వసూళ్లకు రెండువైపులా పదును

ప్రైవేట్, ప్రభుత్వ ఉపాధ్యాయులు, స్కూళ్లను లక్ష్యంగా చేసుకుని అక్రమ వసూళ్లు సాగిస్తున్నారు పలువురు ఎంఈఓలు. పలువురు ఎంఈఓలు.. కొందరు ఉపాధ్యాయులను స్కూళ్లకు పంపకుండా ఎమ్మార్సీల్లోనే ఉంచుకుంటున్నారు. గ్యాంగ్‌ను వెంటేసుకుని, కొంద రు స్కూళ్ల విజిట్‌కు వెళ్తారన్న విమర్శలు కూడా ఉన్నాయి. తమ కనుసన్నల్లో నడిచే టీచర్లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కొందరు టీచర్ల లోపాలు గుర్తిస్తారు. తన అనుయాయ టీచర్ల ద్వారా వచ్చిన సమాచారం మేరకు స్కూళ్లు విజిట్ చేస్తారు. ధాం...ధాం... అంటారు. సీరియస్ యాక్షన అంటూ హెచ్చరిస్తారు. తర్వాత తన అనుచర టీచర్ల ద్వారా బేరసారాలకు దిగుతారు. 'సార్..... చర్యలు తీసుకోకుండా నేను మాట్లాడు తాను... నేను చెప్పింది సర్దుబాటు చేయ్" అంటూ అనుయాయ టీచర్లు పావులు కదుపుతారు. అనుకున్న పైకం ఎంఈఓకు చేరగానే...ఇక ఏం చర్యలు ఉండవు. అదేవిధంగా సర్దుబాటు, బదిలీలు, నాడు-నేడు పనుల్లో సైతం వాటాలు లాగేస్తారు. అదేవిధంగా ప్రైవేట్ స్కూళ్ల ఇలా ప్రభుత్వ స్కూళ్ల విషయం ఇక చెప్పనక్కరలేదు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్లకు అనుమతులు, గుర్తింపు, రెన్యూవల్ పేరు చెప్పి ఇబ్బంది ముబ్బడిగా పిండుకుంటున్నారు. రూ. 50 వేల నుంచి రూ. 2 లక్షలు, రూ. 3 లక్షలు ఇలా ఎంత పడితే అంత లాగేస్తున్నారు. డీఈఓ ఆఫీస్, ఆర్‌జేడీ ఆఫీసలోని అధికా రుల పేర్లు చెప్పి కూడా కొందరు ఎంఈఓ లు శ్రుతిమించి వసూళ్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కూడేరు ఎంఈఓ చంద్రశేఖర్ రూ.2 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కడం అందుకు దర్పణం పడుతోంది. ఇలా చాలా మందే ఉన్నారు.

## ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యం

**పెద్దపల్లి, సెప్టెంబరు 18** ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసి ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా పని చేస్తున్నామన్నారు. రూ.2 లక్షల వరకు ఏక కాలంలో రుణ మాఫీ చేశామని, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, 200 యూ నిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500కే సబ్సిడీ వంట గ్యాస్ అందిస్తున్నదని అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ప్రాంగ ణంలో పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన తెలంగాణ ప్రజాపాలన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్యం దిశగా హైదరాబాద్ సంస్థానం విలీనమైన రోజున తెలంగాణ ప్రజా పాలన దినోత్స వంగా నిర్వహించుకుంటున్నామన్నారు. 1948 సెప్టెంబర్ 17వ తేదీన చరిత్రలో చాలా ప్రాముఖ్యత ఉందని, 75 ఏళ్ల క్రితం ఇదే రోజున హైదరాబాద్ సంస్థానం రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య భారతదేశంలో అంతర్భాగంగా మారిందన్నారు. తెలంగాణ ప్రజా స్వామిక స్వేచ్ఛను పొందడం కోసం ఆనాటి సమాజం ఉద్యమించిందని, ఆదివాసీ యోధుడు కొమురం భీమ్, దొడ్డి కొమురయ్య, రావి నారాయ ణరెడ్డి, స్వామి రామానందతీర్థ, భీంరెడ్డి నర్సింహారెడ్డి, వీర వనిత చాకలి ఐలమ్మ, ప్రజాఉద్యమానికి సేనాధిపతిగా నిలిచిన ఆరుట్ల రామచం ద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షంగౌడ్, దేవులపల్లి వేంకటేశ్వర్‌రావు, బద్దం ఎల్లారెడ్డి వంటి ప్రజానేతల త్యాగాలను సగర్వంగా



స్మరించుకుందామన్నారు. తమ అక్షరాలతో ప్రజల్లో ఉత్తేజాన్ని నెలకొల్పిన సురవరం ప్రతాపరెడ్డి, ప్రజాకవి కాళోజీ, మగ్దూం మొహియుద్దీన్, దాశరథి కృష్ణమాచార్య, సుద్దాల హనుమంతు, బండి యాదగిరి, షోయబుల్లాఖాన్ వంటి సాహితీమూర్తులకు ఘనమైన నివాళులర్పిద్దామన్నారు.

ఫ రైతులకు ఏకకాలంలో రుణమాఫీ

ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తూ ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీ పథకా లను అమలుచేసే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని నేరెళ్ల శారద అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన 2 రోజుల వ్యవధిలోనే మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా బస్సు ప్రయా ణం సౌకర్యం కల్పించామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా పథకాన్ని ప్రారంభించామని, రాష్ట్రంలోని పేదలకు గృహావసరాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం గృహజ్యోతి పథకాన్ని ప్రారంభిం చిందని అన్నారు. రైతు సంక్షే మమే ప్రథమ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, ఏక కాలంలో రుణమాఫీ అంశాన్ని సుసాధ్యం చేసిందని, 2 లక్షల వరకు రైతులకు రుణమాఫీ చేశామన్నారు. మహిళలను ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి కార్యక్రమాన్ని రూపొందించి, వచే ఐదేళ్లలో దాదాపు లక్ష కోట్ల రుణాలు మహిళలకు అందేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ప్రజలందరికి సకాలంలో నాణ్యమైన వైద్యసేవలు అందిం చాలనే ఉద్దేశంతో ప్రభుత్వం యూనివర్సల్ హెల్త్ కేర్ పాలసీ రూపొందిస్తోందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని బలోపేతం చేసిందన్నారు. జిల్లాలోని స్థానిక యువతకు ఉపాధి లభించే విధంగా వివిధ కోర్సులలో అవరమైన శిక్షణ అందించేందుకు ఎంపీడీవో ప్రాంగణంలో ఆధునిక టాస్క్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని, యువత డ్రగ్స్ గంజాయి వంటి వాటికి అలవాటుపడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, దీనిని నివారించేందుకు ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. అనంతరం ఆమె మహిళా శిశు సంక్షేమ శాఖ, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు కఠారి రేవతిరావు, అదనపు కలెక్టర్లు జె అరుణశ్రీ, జీవీ శ్యాంప్రసాద్‌లాల్, డీసీపీ ఎం చేతన, ఆర్డీవో బీ గంగయ్య, జిల్లా అధికారులు, ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే నాలుగేళ్లలో రాజధాని నిర్మాణం పూరి

**కడప,**

ప్రొద్దుటూరులో కలిపి రేపు(గురువారం) 75 అన్న క్యాంటీన్లు ప్రారంభం కాబోతున్నాయని తెలిపారు. రాజధాని నిర్మాణం ఒకటి రెండు నెలలో ప్రారంభించి, నాలుగు సంవత్సరాలలో పూర్తి చేస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 12,500 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి అయితే శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి నీళ్లు వాడుకోవడానికి వెసులుబాటు అవుతుందన్నారు.

వైస్సార్సీపీ ప్రభుత్వంలో ఏదేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరిపిందని ఆరోపించారు. పక్క రాష్ట్రాలకు ఇసుకను వైస్సార్సీపీ నాయకులు మాఫియాలాగా అక్రమ రవాణా చేసి, వేల కోట్ల రూపాయలు దోచుకున్నారన్నారు. ప్రైవేట్ మద్యం విధానాన్ని తీసుకునివచ్చి అన్ని బ్రాండ్‌లకు పరిచయం చేయబోతున్నారని తెలిపారు. మద్యం రేట్లు తగ్గించి ప్రతి పేదవాడికి అందే విధంగా తెస్తున్నారని శ్రీనివాసులు రెడ్డి వెల్లడించారు.

## ఏసీబీ వలలో ఎంఈఓ

**కూడేరు సెప్టెంబరు :**

అనంతపురం జిల్లా కూడేరు మండల విద్యాధికారి (ఎంఈఓ)-1 చంద్రశేఖర్ ఏసీబీ వలలో చిక్కాడు. అనంతపురం నగర శివారులోని ఏపీఐజీసీ కార్యాలయం వద్ద విరిడియన ఎకోలి స్కూల్‌లో పనిచేస్తున్న సిబ్బంది సాగర్ నుంచి మంగళవారం సాయం త్రం రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అనంతపురం ఇనచార్జి డీఎస్పీ జెస్సీ ప్రశాంతి ఆ వివరాలు వెల్లడించారు. కూడేరు మండలం ముష్టూరు గ్రామ సమీపాన ఉన్న విరిడియన ఎకోలి పాఠశాల తనిఖీ సమయంలో తనకు రూ.2 లక్షలు లంచం ఇవ్వాలని ఎంఈఓ చంద్రశేఖర్ డిమాండ్ చేశాడు. లేదంటే పాఠశాలకు వ్యతిరేకంగా ప్రభుత్వానికి నివేదికలు పంపుతానని బెదిరించాడు. దీంతో పాఠశాల యాజమా న్యం.. ఏసీబీని ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో అనంతపురం నగర శివారులోని ఏపీఐజీసీ కార్యాలయం వద్ద పాఠశాల సిబ్బంది నుంచి ఎంఈఓ రూ.2 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీతోపాటు సీఐలు కృష్ణారెడ్డి, మోహనకృష్ణ.. సిబ్బందితో కలిసి దాడి చేసి, పట్టుకున్నారు. నగదు స్వాధీనం చేసుకున్నారు. పాఠశాలలో పనిచేస్తున్న సాగర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ జెస్సీ ప్రశాంతి తెలిపారు.

## శ్రుతిమించిన చేతివాటం..!

**బదిలీ కాకపోవడమే బరితెగింపునకు బలం..**

మండలాల్లో చాలా మంది ఎంఈఓలు ఏళ్ల తరబడి బదిలీ కాకుండా స్థానికంగానే తిష్టవేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా మెజార్టీ ఎంఈఓలు 7 ఏళ్ల నుంచి 12 ఏళ్ల వరకూ బదిలీకాకుండా మండలాల్లోనే పాతుకుపోయారు. రాష్ట్రవ్యాప్తంగా బదిలీలు చేపట్టకపోవడం వారికి కలిసొస్తోంది. ఉన్న మండలాల్లోనే తిష్టవేసుకుని, స్థానికంగా పట్టు సాధించారు. వీళ్లకు బదిలీలు నిర్వహించకపోవంతోనే భారీగా అక్రమాలకు పాల్పడుతున్నారంటూ ఈనెల 2న 'వీళ్లకు బదిలీలు లేవా' శీర్షికన ఆన్ర?ధజ్యోతి కథనం ప్రచురించింది. ఒకవైపు ఉపాధ్యాయులు, మరోవైపు ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల కరస్పాండెంట్ల నుంచి ఎంఈఓల బదిలీలకు బలంగా డిమాండ్ చేస్తున్నారు. కూడేరు ఎంఈఓ చంద్రశేఖర్ 7 ఏళ్లకుపైగా స్థానికంగా ఉన్నారు. 2017 నుంచి కూడేరులో ఉన్నట్లు విద్యాశాఖాధికారులు చెబుతున్నారు. ఈ బలంతోనే ప్రైవేటు స్కూళ్లలో వసూళ్లకు తెరతీసి అడ్డంగా ఏసీబీకి చిక్కారు. రెండు చేతులా అక్రమ వసూళ్లకు పాల్పడుతూ కొందరు ఎంఈఓలు రూ.కోట్లకు పడగలెత్తారు. ఏసీబీ మరింత దృష్టి సారిస్తే... మరిన్ని అవినీతి తిమింగలాలు బయట పడే అవకాశం ఉందన్న చర్చ విద్యాశాఖలో సాగుతోంది.

# ఇంకా కోలుకోని గ్రామాలు

**ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అతలాకుతలం**

**బంధవీధి, కొమ్ములవాడ గ్రామాలపై విరుచుకుపడిన**

**కొండచరియలు, భారీ చెట్లు**

**రూపురేఖలు మారిపోయిన పంట పొలాలు**

**పది రోజులుగా విద్యుత్, మంచినీటి సరఫరా లేక గిరిజనుల**

**ఇబ్బందులు**

**కన్నెత్తి చూడని అధికారులు**

**కలెక్టర్, ఐటీడీఏ పీవో స్పందించాలని ఆదివాసీల వేడుకోలు**

**సీలేరు, సెప్టెంబరు 18:** బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఈ నెల 8న కురిసిన భారీ వర్షాలకు జీకేవీధి మండలంలోని పలు గ్రామాలు అతలాకుతలమయ్యాయి. ముఖ్యంగా బంధవీధి, కొమ్ములవాడ గ్రామాల్లోని పంట పొలాలపైకి కొండచరియలు, భారీ చెట్లు, బురద విరుచుకుపడ్డాయి. దీంతో పొలాల రూపురేఖలే మారిపోయాయి. అయితే ఇప్పటి వరకు పంట నష్టాన్ని అంచనా వేయడానికి అధికారులు తమ గ్రామాలకు రాలేదని గిరిజన రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భారీ వర్షాలు చేసిన విధ్వంసం నుంచి బంధవీధి, కొమ్ములవాడ గ్రామాలు ఇంకా కోలుకోలేదు. పది రోజులుగా విద్యుత్ సరఫరా లేదు. మంచినీటి పథకాలు మరమ్మతులకు గురికావడంతో గిరిజనులు తాగునీటికి కటకటలాడుతున్నారు. గత్యంతరం లేక వాగుల నుంచి నీరు తెచ్చుకుని తాగుతున్నారు. పంట పొలాలను కొండచరియలు, చెట్లు, బురద ముంచెత్తడంతో వాటి రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. పొలాలను గుర్తు పట్టలేని పరిస్థితిలో ఉన్నాయి. ఇప్పటి వరకు తమ గ్రామాలను అధికారులు సందర్శించలేదని బంధవీధి, కొమ్ములవాడ గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము దుర్భర జీవనం సాగిస్తున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యాడని వాపోతున్నారు. ఇప్పటికైనా కలెక్టర్, ఐటీడీఏ పీవో స్పందించి అధికారులను పంపించి పంట నష్టాన్ని అంచనా వేయించాలని, విద్యుత్ సరఫరా, మంచినీటి సరఫరాను పునరుద్ధరించాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com